శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే తారకరామారావు, సభకు భారీగా హాజరైన ప్రజలు

ఆరిపోయే దీపం ఆ పార్టీ

మొదటిపేజీ తరువాయి...

గ్యారంటీ పథకాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఆరు దశాబ్దాలపాటు పాలించి ప్రజలను పట్టించుకోని పార్టీ ఇప్పుడు 'ఒక్క ఛాన్స్' అంటూ ఓట్లు అడుగుతున్నదని మండిపడ్డారు. 'గ్యారంటీలు.. గ్యారంటీలు' అని ఊదరగొడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముందు వారి సీటుకు గ్యారంటీ ఉందో లేదో చూసుకోవాలని హితవు పలికారు. తొమ్మిదిన్నరేండ్ల నుంచి పరుగెడుతున్న ప్రగతి రథ చక్రాలు ఇకపై కూడా ముందుకు సాగాలంటే ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

ఓట్లు కొనేందుకు కర్ణాటక నుంచి కాంగ్రెస్ డబ్బు

వచ్చే ఎన్నికల్లో బడా బాబులు రంగంలోకి దిగి ఓట్లు కొనేందుకు కర్ణాటక నుంచి డబ్బులు తెప్పిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇందుకోసం కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ప్రత్యేక పన్నులు కూడా వేస్తున్నదని ఆరోపించారు. ఎన్ని వందల కోట్లు వచ్చినా తెలంగాణ అమ్ముడు పోయే రాష్ట్రం కాదని స్పష్టం చేశారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. 'కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలేమోగానీ.. మూడు గ్యారంటీలు మాత్రం ప్రజలకు ఖాయం. 1. మూడు గంటల కరెంటు 2. సీల్డ్ కవర్ ముఖ్యమంత్రి విధానం 3. అవినీతి, కుంభకోణాలు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు రూ.కోట్లు వెచ్చించి టికెట్లు కొనుక్కొంటున్నారని విమర్శించారు. ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు దింపుడు కల్లం ఆశలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పట్టువదలని విక్రమార్కుడని, పదేండ్లలో సత్తుపల్లిలో రూ.1,000 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారని ప్రశంసించారు.

రైతును రాజును చేసిన కేసీఆర్

> రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందిస్తూ సీఎం కేసీఆర్ రైతును రాజు చేశారని మంత్రి కేటీఆర్ అన్నారు. రూ.43 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా నీరు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యరంగం బలోపేతమైందని, నేడు ప్రభుత్వ దవాఖానలో ప్రసవించిన మహిళలకు కేసీఆర్ కిట్లు అందుతున్నాయని గుర్తుచేశారు. ఆడబిడ్డ పుడితే రూ.13 వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేలు ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల మంది వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు నెలనెలా పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దివ్యాంగులకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. ఒక్కరోజే సత్తుపల్లిలో రూ.125 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని,ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృషితో సత్తుపల్లికి నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలమవుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మం నగరం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందిందని తెలిపారు. అంజనాపురం పామాయిల్ ఫ్యాక్టరీతో ప్రత్యక్షంగా 250 మందికి, పరోక్షంగా 3 వేల మంది ఉపాధి లభిస్తుందని చెప్పారు. గోద్రెజ్ కంపెనీ రూ.300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నదని వెల్లడించారు. రైతాంగం సంప్రదాయ పంటల స్థానంలో ఆయిల్‌పామ్ వంటి దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే తోటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు.

కుట్ర బట్టబయలైంది ఇలా..

శంషాబాద్‌లోని తమ ఆస్తుల్లో జోక్యం చేసుకోరాదని హెచ్ఎండీఏ, పోలీసులను ఆదేశిస్తూ 1997లో హైకోర్టు రెండు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని ఆ ఇద్దరు పిటిషనర్లు కోర్టుకు నివేదిస్తూ వస్తున్నారు. తద్వారా యథాతథ స్థితిని కొనసాగించేలా సింగిల్ జడ్జి నుంచి స్టేటస్‌కో ఆదేశాలను కూడా పొందారు. 'పైగా' భూముల వ్యవహారంపై చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ జరుపుతున్నందున ఆ ఇద్దరి పిటిషన్లను కూడా సీజే బెంచ్‌కి నివేదించాలని హైకోర్టు రిజిష్ట్రార్‌కు సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఆ రెండు వ్యాజ్యాలు ఇటీవల చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఏజీ ఆఫీసులోని ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది ఏ సంతోష్‌రెడ్డి ఈ కేసు ఫైళ్లను, వాస్తవ పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయడంతో కుట్ర వెలుగులోకి వచ్చింది. అనంతరం ఇందుకు సంబంధించిన ఆధారాలను ఏజీ హైకోర్టుకు నివేదించారు. గతంలో హైకోర్టు ఇచ్చినట్టుగా పిటిషనర్లు చెప్తున్న మధ్యంతర ఉత్తర్వులు బోగస్‌వేనని రుజువు చేశారు. వాటితోనే కోర్టును మోసగించేందుకు పిటిషనర్లు ప్రయత్నిస్తున్నారని వాదించారు.

2007లోనే తెలంగాణ ఏర్పడిందట!

వాస్తవానికి హెచ్ఎండీఏని నిలువరిస్తూ గతంలో హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదన్న విషయాన్ని ఆధారాలతో సహా ఏజీ తెలిపారు. దీనితో పాటు పిటీషనర్లు కోర్టుకు సమర్పించిన పత్రాల్లో 2007లోనే 'తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ పంచాయతీ' అని ఉన్న రశీదును హైకోర్టు దృష్టికి తెచ్చారు. తద్వారా పిటీషనర్లు సమర్పించినవి రశీదులు తప్పుడువని రుజువు చేశారు. దీంతో పిటిషనర్లు నివేదించిన నకిలీ ఉత్తర్వులు, రశీదుల్లో వివరాలను సమగ్ర పరిశీలించి వాస్తవ నివేదిక సమర్పించాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా ఆ ఉత్తర్వులు, రశీదులను క్షుణ్ణంగా పరిశీలించిన హైకోర్టు రిజిస్ట్రీ.. అవన్నీ బోగస్‌వేనని తేల్చింది. అందుకు సంబంధించిన నివేదికను శుక్రవారం సీల్డ్ కవర్‌లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ ధర్మాసనానికి సమర్పించింది. దీంతో ఈ నివేదిక ప్రతులను అక్టోబర్ 3లోగా పిటిషనర్లకు, రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని రిజిస్ట్రీకి ధర్మాసనం స్పష్టం చేసింది. తమ తమ వాదనలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని పిటిషనర్లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను అక్టోబర్ 13కు వాయిదా వేసింది.

తప్ప మీద తప్ప

పిటిషనర్లు 2007, 2012లో సమర్పించిన రశీదుల్లో 'తెలంగాణ రాష్ట్రం, శంషాబాద్ గ్రామం' అని ఉండటంతోపాటు ఆ రెండు రశీదుల్లో చేతి రాత కూడా ఒకే విధంగా ఉండటం గమనార్హం. పైపెచ్చు 2007 నాటి రశీదులో పన్ను కట్టిన మొత్తం రూ.2 వేలు అని కాకుండా 'రెండు వేళ్లు' అని పేర్కొన్నారు. ఇదేవిధంగా 2012 నాటి రశీదులోనూ తప్పుగానే ఉన్నది. ఐదేండ్ల తర్వాత జారీచేసిన రశీదులోని దస్తూరీ కూడా ఒకే తరహాలో ఉన్నది.

న్యాయమూర్తి పేరులోనూ తప్పే!

1998లో హైకోర్టు జారీచేసినట్టుగా పిటిషనర్లు చెప్తున్న మధ్యంతర ఉత్తర్వుల కాపీలు నకిలీవని స్వయంగా హైకోర్టు రికార్డులే స్పష్టం చేస్తున్నాయి. పైపెచ్చు నాటి హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ఎన్‌డీ పట్నాయక్ పేరుకు బదులుగా 'ఎండీ పట్నాయక్' అని రాశారు. వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎండీ పట్నాయక్ అనే వ్యక్తి ఎన్నడూ న్యాయమూర్తిగా పనిచేయలేదు. దీంతో పిటిషనర్లు సమర్పించిన హైకోర్టు తీర్పు సర్టిఫైడ్ కాపీ నకిలీదని రిజిస్ట్రీ తేల్చింది.

మహా కుట్ర?

శంషాబాద్‌లో తొలుత 50 ఎకరాలను కాజేసిన తర్వాత పిటిషనర్లు మరో 140 ఎకరాలను కూడా అక్రమంగా వశం చేసుకోవాలని కుట్ర పన్నినట్టు సమాచారం. ఇప్పటికే వారు కబళించేందుకు ప్రయత్నించిన 50 ఎకరాల పక్కనే ప్రభుత్వానికి మరో 140 ఎకరాల భూమి ఉన్నది. ఈ 190 ఎకరాల భూమిని కాజేయాలన్న పిటిషనర్ల కుట్రను రాష్ట్ర ప్రభుత్వం ఆదిలోనే అడ్డుకున్నది.

వెయ్యి కోట్ల భూమికి సర్కారు రక్ష

మొదటిపేజీ తరువాయి...

భూముల వ్యవహారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలోనే ట్రక్కు టెర్మినల్ నిర్మాణం కోసం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ గ్రామ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) దాదాపు 214.02 ఎకరాల భూములను సేకరించింది. ఈ మేరకు అప్పట్లో అవార్డు (నంబర్ 1/1990, ఫైల్ నంబర్ ఐఏ 84/86)ను కూడా జారీ చేసింది. వీటిలో 'పైగా' భూములు కూడా ఉన్నాయి. కానీ, ఆ భూముల్లో సుమారు 50 ఎకరాలు తమవేనంటూ ఇద్దరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టుకు సమర్పించారు. ఆ భూములను కాజేసేందుకు కుట్ర పన్నారు. సర్వే నంబర్ 725/21లో 7 ఎకరాల 31 గుంటలు, సర్వే నంబర్ 725/23లో 10 ఎకరాల 7 గుంటలు, సర్వే నంబరు 725/24లో 12 ఎకరాల 34 గుంటలతోపాటు మరికొన్ని ఇతర సర్వే నంబర్లలో ఉన్న ఆ భూములను తమ పూర్వీకులు 'పైగా అథారిటీ' నుంచి వేలంలో కొనుగోలు చేశారని పేర్కొంటూ ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ యాహియా ఖురేషీ, వట్టెపల్లికి చెందిన మహ్మద్ మొయినుద్దీన్ హైకోర్టులో రెండు వ్యాజ్యాలను దాఖలు చేశారు. వాటిలోని అంశాలను నిజాం ఆస్తుల వివాద మూలాలకు సంబంధించినవిగా కోర్టు భావించింది. ఆ పిటిషన్లను సీఎస్-7 బ్యాచ్ కేసులుగా పిలిచే పిటిషన్లతో జతచేసి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరుపుతున్నది.

కుట్ర బట్టబయలైంది ఇలా..

శంషాబాద్‌లోని తమ ఆస్తుల్లో జోక్యం చేసుకోరాదని హెచ్ఎండీఏ, పోలీసులను ఆదేశిస్తూ 1997లో హైకోర్టు రెండు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని ఆ ఇద్దరు పిటిషనర్లు కోర్టుకు నివేదిస్తూ వస్తున్నారు. తద్వారా యథాతథ స్థితిని కొనసాగించేలా సింగిల్ జడ్జి నుంచి స్టేటస్‌కో ఆదేశాలను కూడా పొందారు. 'పైగా' భూముల వ్యవహారంపై చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ జరుపుతున్నందున ఆ ఇద్దరి పిటిషన్లను కూడా సీజే బెంచ్‌కి నివేదించాలని హైకోర్టు రిజిష్ట్రార్‌కు సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఆ రెండు వ్యాజ్యాలు ఇటీవల చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఏజీ ఆఫీసులోని ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది ఏ సంతోష్‌రెడ్డి ఈ కేసు ఫైళ్లను, వాస్తవ పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయడంతో కుట్ర వెలుగులోకి వచ్చింది. అనంతరం ఇందుకు సంబంధించిన ఆధారాలను ఏజీ హైకోర్టుకు నివేదించారు. గతంలో హైకోర్టు ఇచ్చినట్టుగా పిటిషనర్లు చెప్తున్న మధ్యంతర ఉత్తర్వులు బోగస్‌వేనని రుజువు చేశారు. వాటితోనే కోర్టును మోసగించేందుకు పిటిషనర్లు ప్రయత్నిస్తున్నారని వాదించారు.

2007లోనే తెలంగాణ ఏర్పడిందట!

వాస్తవానికి హెచ్ఎండీఏని నిలువరిస్తూ గతంలో హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదన్న విషయాన్ని ఆధారాలతో సహా ఏజీ తెలిపారు. దీనితో పాటు పిటీషనర్లు కోర్టుకు సమర్పించిన పత్రాల్లో 2007లోనే 'తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ పంచాయతీ' అని ఉన్న రశీదును హైకోర్టు దృష్టికి తెచ్చారు. తద్వారా పిటీషనర్లు సమర్పించినవి రశీదులు తప్పుడువని రుజువు చేశారు. దీంతో పిటిషనర్లు నివేదించిన నకిలీ ఉత్తర్వులు, రశీదుల్లో వివరాలను సమగ్ర పరిశీలించి వాస్తవ నివేదిక సమర్పించాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా ఆ ఉత్తర్వులు, రశీదులను క్షుణ్ణంగా పరిశీలించిన హైకోర్టు రిజిస్ట్రీ.. అవన్నీ బోగస్‌వేనని తేల్చింది. అందుకు సంబంధించిన నివేదికను శుక్రవారం సీల్డ్ కవర్‌లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ ధర్మాసనానికి సమర్పించింది. దీంతో ఈ నివేదిక ప్రతులను అక్టోబర్ 3లోగా పిటిషనర్లకు, రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని రిజిస్ట్రీకి ధర్మాసనం స్పష్టం చేసింది. తమ తమ వాదనలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని పిటిషనర్లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను అక్టోబర్ 13కు వాయిదా వేసింది.

కర్ణాటకలో కాంగ్రెస్ ట్యాక్స్

మొదటిపేజీ తరువాయి...

భూముల ధరలు పెరిగే అవకాశం ఉండటంవల్లే పన్ను పెంపు నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు చెప్తున్నారు. అయితే, జరుగుతాయో, జరుగవో తెలియని అభివృద్ధి పనులను చూపించి ఇప్పుడే ఇబ్బడిముబ్బడిగా పన్నువాత వేయడమేంటని బిల్డర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై 43 బిల్డర్ అసోసియేషన్లు అభ్యంతరాలు లేవనెత్తాయి. గైడెన్స్ వ్యాల్యూ పేరుతో పెంచిన పన్నులను వెంటనే తగ్గించాలని విజ్ఞప్తి చేశాయి. అయినప్పటికీ, ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకెళ్లడంపై పలువురు మండిపడుతున్నారు.

పెంపునకు కారణాలెన్నో..

గడిచిన ఐదేండ్లలో గైడెన్స్ వ్యాల్యూలో మార్పులు చేయలేదని, అందుకే ఇప్పుడు పన్ను పెంపు నిర్ణయం తీసుకొన్నట్టు ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, రాజకీయ ప్రయోజనాలే దీని వెనుక అసలు కారణమని అనుమానిస్తున్నారు. ఇటీవలి కర్ణాటక ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీ పథకాలను ఆర్భాటంగా ప్రకటించింది. గృహజ్యోతి పథకం పేరిట 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు, రూ.1,500 ఇచ్చే యువనిధి స్కీమ్, మహిళలకు నెలకు రూ.2 వేలు ఇచ్చే గృహలక్ష్మి స్కీమ్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే 'శక్తి పథకం'ను తీసుకొచ్చింది. అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఈ స్కీమ్‌ల అమలు పూర్తిస్థాయిలో జరుగట్లేదు. ఈ పథకాలను అమలు చేయాలంటే ఏటా రూ. 65 వేల కోట్లను వెచ్చించాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరంకు ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరుగాల్సి ఉన్నది. ఆ ఎన్నికల ప్రచారానికి పెద్దమొత్తంలో నిధులు అవసరం. ఈ క్రమంలోనే వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొన్న కర్ణాటక కాంగ్రెస్ సర్కారు పన్ను మోతకు సిద్ధమైందని విపక్ష పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

నిజాం వ్యాయామ కాలేజీకి మహర్దశ

- 90 ఏండ్ల బిల్డింగ్ స్థానంలో కొత్త భవనం
- సీఎం కేసీఆర్ సూచనలతో రేపే శంకుస్థాపన

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): చారిత్రక నేపథ్యమున్న నిజాం వ్యాయామ కాలేజీకి మహర్దశ పట్టనున్నది. సీఎం కేసీఆర్ సూచనతో రూ.20 కోట్ల వ్యయంతో అధునాతన భవనం ప్రభుత్వం నిర్మించబోతున్నది. కొత్త భవనం నిర్మాణానికి సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అందుకోసం తెలంగాణ రాష్ట్ర విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) ఏర్పాట్లు చేస్తున్నది. వ్యాయామ విద్య ప్రాధాన్యాన్ని గ్రహించిన నాటి నిజాం పాలకులు హైదరాబాద్‌లోని దోమలగూడలో 11 ఎకరాల్లో దక్కన్ వ్యాయామ కళాశాలను 1931లో ఏర్పాటు చేశారు. కాలక్రమేణ అది ప్రభుత్వ వ్యాయామ కాలేజీగా అవతరించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఒకే పిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీని గత పాలకులు పట్టించుకోలేదు. ఎంతో ప్రాశస్త్యం ఉన్న ఆ కాలేజీ భవితవ్యం గురించి సీఎం కేసీఆర్‌కు వివరించగా, తక్షణమే స్పందించారు. అత్యాధునిక వసతులతో కొత్త భవనం నిర్మించాలని, మరిన్ని హంగులతో క్రీడా మైదానాన్ని సైతం విస్తరించాలని ఆదేశించారు. 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తగా నిర్మించే భవనంలో అత్యాధునికంగా పది తరగతి గదులు, సైకాలజీ అనాటమీ ల్యాబ్, ఫిజియోథెరపీ ల్యాబ్, ఫస్ట్ ఎయిడ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, అడియో వీడియో విజువల్ ల్యాబ్, జిమ్ రూం, గేమ్స్ ఎక్విప్‌మెంట్ స్టోర్ రూం, యోగా ప్రాక్టీస్ హాల్, లైబ్రరీ, ఎగ్జామినేషన్ రూం, ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్ రూంలు ఉంటాయి. మరో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో గర్ల్స్ హాస్టల్ భవనం, కిచెన్, డైనింగ్ హాల్ నిర్మిస్తారు. రన్నింగ్ ట్రాక్, బాస్కెట్ బాల్ కోర్ట్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు కానున్నాయి. ఈ కాలేజీలో డీపీఈడీ, బీపీఈడీ కోర్సులు ఉన్నాయి. ఏటా 500 మంది విద్యనభ్యసిస్తారు.

మూడు రోజులు వర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలోని కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతున్నదని, దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించిందని వెల్లడించింది. ఫలితంగా వర్షాలు పడే అవకాశమున్నట్టు తెలిపింది.

15 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): తిరుమలలో అక్టోబర్‌లో నిర్వహించే శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను టీటీడీ వెల్లడించింది. ఈ నెల 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు కొనసాగనున్న కారణంగా ఉత్సవాల ఆరంభం నుంచి ముగింపు రోజు వరకు అష్టాదశ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసింది. ఆర్జిత బ్రహ్మోత్సవ సేవ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను నిర్దేశిత వాహన సేవకు అనుమతిస్తారు.

నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్

- 15న రాత్రి 7 నుంచి 9 గంటల వరకు పెద్ద శేష వాహనంపై శ్రీవారి ఊరేగింపుతో నవరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం.
- 16న ఉదయం 8 నుంచి 10 గంటల వరకు చిన్న శేషవాహనం, రాత్రి 7 నుంచి 9 వరకు హంస వాహన సేవ.
- 17న ఉదయం 8-10 గంటల వరకు సింహవాహన సేవ, రాత్రి 7-9 గంటల వరకు ముత్యపు పందిరి.
- 18న ఉదయం 8-10 గంటల వరకు కల్ప వృక్షవాహన సేవ, రాత్రి 7-9 గంటల వరకు సర్వభూపాల వాహనం సేవ.
- 19న ఉదయం 8-10 గంటల వరకు మోహినీ అవతారం, రాత్రి 7-9 గంటల వరకు గరుడ వాహన సేవ.
- 20న ఉదయం 8-10 గంటల వరకు హనుమద్ వాహన సేవ, సాయంత్రం 4 గంటల నుంచి పుష్పక విమాన సేవ, ఆ తర్వాత గజ వాహన సేవ.
- 21 ఉదయం 8-10 గంటల వరకు సూర్యప్రభ వాహన సేవ, రాత్రి 7-9 గంటల వరకు చంద్రప్రభ వాహన సేవ.
- 22న ఉదయం 8-10 గంటల వరకు స్వర్ణ రథోత్సవం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు అశ్వవాహన సేవ.
- 23న శ్రీవారికి చక్రస్నానంతో ఉత్సవాల సమాప్తి.

లోకం పోకడ

మతిగాని పోయిందా? ఐదెకరాలు ఇచ్చేసి కాంగ్రెస్ టిక్కెట్ కొన్నావా? ఐదువేల ఓట్లన్నా వస్తాయా? అనవసరంగా రైతుబంధు డబ్బులు పోగొట్టావు గదా!

తెలంగాణ ఎన్నికలకు బెంగళూరులో కాంగ్రెస్ ట్యాక్స్

- ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఆరోపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో నిధుల సమీకరణకు బెంగళూరు బిల్డర్లపై పొలిటికల్ ఎలక్షన్ టాక్స్‌ను ప్రతి చదరపు అడుగుకు రూ.500 చొప్పున పన్ను విధించడం ప్రారంభించిందని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆరోపించారు. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్.. స్కాముల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. కర్ణాటక నిధులను తీసుకొచ్చి తెలంగాణలో ఎంత వెదజల్లినా ఇక్కడి ప్రజలను మోసం చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజలు స్కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.

వర్షకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	36.2°c	22.5°c
నల్లగొండ	35.9°c	24.0°c
రంగారెడ్డి	34.5°c	21.3°c
మెదక్	34.1°c	21.2°c
ఖమ్మం	34.0°c	23.0°c
హైదరాబాద్	31.2°c	23.0°c
నిజామాబాద్	30.3 °c	22.5°c
వరంగల్	29.0°c	24.0°c
మహబూబ్‌నగర్	28.3°c	23.4°c
కరీంనగర్	27.0°c	24.0°c

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌హెచ్‌బీలో..

నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 43
- పోస్టులు: జనరల్ మేనేజర్, డీజీఎం, అసిస్టెంట్ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 18
- వెబ్‌సైట్: https://nhb.org.in

ఐవోఎల్‌లో..

ఇండియా ఆప్టెల్ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: సీనియర్ మేనేజర్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్)
- దరఖాస్తు, చివరితేదీ తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- వెబ్‌సైట్: www.indiaoptel.in

ఎన్ఐటీటీఆర్‌సీలో...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీఆర్‌సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, టెక్నీషియన్ తదితరాలు
- దరఖాస్తు, చివరితేదీ తదితరాల కోసం వెబ్‌సైట్: https://www.nittrc.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం చరిత్ర, కరెంట్ అఫైర్స్, డీఎస్సీ ప్రత్యేకం ఫిజిక్స్, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.